క్లుప్తంగా

ఉపాధ్యాయురాలికి సత్కారం



ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ఎంఈఓలు, గ్రామస్తులు

నరసన్నపేట: మండలంలోని లకిమేర స్కూల్లో గత 8 ఏళ్లగా ఉపాధ్యాయినిగా సేవలందించి బదిలీపై వెళ్తున్న సురేఖను గ్రామస్తులు బుధవారం సత్కరించారు. కోమర్తి సర్పంచ్ ఉంగటి చిన్నమ్ముడు, ఎస్ఎంసీ చైర్మన్ సబ్బి రాము ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓలు దాలినాయుడు, శాంతారావు, ఉపాధ్యాయులు బమ్మిడి శ్రీరామమూర్తి, గ్రామస్తులు లావేటి సూర్యనారాయణ, సబ్బి సూర్యనారాయణ, వాన లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

నేడు రేబీస్ వ్యాక్సినేషన్

జలుమూరు: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జలుమూరు, అచ్యుతాపురం, అల్లాడ పశువైద్య ఆస్పత్రుల్లో గురువారం పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా వైద్య అధికార్లు ఎం.దీప్తి, పి.సంతోష్‌కుమార్, కె.నారాయణ మూర్తి బుధవారం తెలిపారు. మూడు నెలలు, అంత కంటే ఎక్కువ వయస్సు ఉన్న పెంపుడు కుక్కలను తీసుకురావాలన్నారు.

ఆమదాలవలసలో..

ఆమదాలవలస: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో గల ప్రాంతీయ పశువైద్యశాల (ఏడీ కార్యాలయం)లో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబీస్ వ్యాధి నివారణ టీకాలు గురువారం వేయనున్నారు. ఈ మేరకు పశుసంవర్థక శాఖ ఏడీ డాక్టర్ ఆర్.ఆనందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉచిత టీకాల కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



మాట్లాడుతున్న డీపీఎం రామ్మోహన్‌రావు

జలుమూరు: స్వయంశక్తి సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వావలంబన చెందాలని డీఆర్‌డీఏ డీపీఎం చింతాడ రామ్మోహన్‌రావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం శక్తి సంఘాల సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. తీసుకున్న రుణాలు చెల్లింపులతోపాటు చేస్తున్న వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందేందుకు తరచూ సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. స్త్రీనిధి రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. స్త్రీనిధి ఏజీఎం సత్యనారాయణ, ఏసీ కోండలరావు, మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యా ప్రమాణాలు పాటించాలి

సారవకోట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పాటించాలని టెక్కలి డిప్యూటీ ఈఓ గార పగడాలమ్మ సూచించారు. మండలంలోని సవర బొంతు ఆశ్రమ పాఠశాలతోపాటు చిన్నకిట్టాలపాడు, బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి వసతిగృహాల్లో ఉంటున్నారని, వారికి నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఆరోగ్య సంబంధ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ ఏడాది 10వ తరగతి ఫలితాల్లో జిల్లా రెండో స్థానం సాధించిందని, వచ్చే విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఎంఈఓ ఎంవీ రమణ ఉన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

బూర్జ: బూర్జ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నారు. ఈ మేరకు ఎస్ఐ బి.అశోక్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇటీవల సారాతో పట్టుబడిన వాహనాలను జిల్లా ఎస్పీ జీ.ఆర్ రాధిక ఆదేశాల మేరకు ఉదయం పది గంటలకు వేలం వేస్తామన్నారు. ఆసక్తి గల వ్యక్తులు వెయ్యి రూపాయల డిపాజిట్ చెల్లించి ఆధార్‌కార్డుతో హాజరుకావాలన్నారు.

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ



శుద్ధిచేసిన విత్తనాలు నాటుతున్న రైతులు

సరుబుజ్జిలి: ప్రకృతిలో సహజసిద్ధంగా తయారుచేసిన ఘనజీవామృతం, బీజామృతంతో విత్తనాలు శుద్ధి చేయడం వల్ల తెగుళ్లు వ్యాపించకుండా పంట మంచి దిగుబడి వస్తుందని ప్రకృతి వ్యవసాయం కొత్తూరు డివిజన్ ఎంటీ సూర్యనారాయణ తెలిపారు. మండలంలోని రావివలస యూనిట్‌లో బుధవారం విత్తనశుద్ధి చేసిన విత్తనాలను పొలాల్లో నాటే ప్రక్రియ నిర్వహించారు. సర్పంచ్ వండాన కృష్ణ, ఐసీఆర్‌పీఈలు శ్రీదేవి, సుమ, పూర్ణారావు, తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.

యజ్ఞంలా జగనన్న సురక్ష

ప్రజాసమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ప్రభుత్వం ఉచితంగా 11 రకాల సేవలను ప్రజలకు అందజేస్తుందన్నారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు, మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: యారబాడులో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



బూర్జ: మామిడివలసలో ధ్రువపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు



ఆమదాలవలస రూరల్: బెలమాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మెళియాపుట్టి: ఇల్లాయిపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పాతపట్నం: ఎ.ఎస్.కవిటీలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



పొందూరు: ధర్మపురంలో ధ్రువపత్రాలను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, అధికారులు



సరుబుజ్జిలి: సింధువాడలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది



ఆమదాలవలస: మెట్టక్కివలసలో ధ్రువపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: కొత్తూరు గ్రామ సచివాలయం-1లో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి



పోలాకి: కొత్తరేవులో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య

పేదల చదువుకు ప్రభుత్వం భరోసా

- పేరెంట్స్ కమిటీ సమావేశంలో స్పీకర్ తమ్మినేని సీతారాం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం బలోపేతానికి చేపడుతున్న పథకాలు పేదల చదువులకు చక్కని భరోసా కల్పిస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో తొగరాం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగితే ఉత్తమ ఫలితాలు సాధించగలరన్నారు. ఉత్తమ విద్యార్థులను ఆణిముత్యాల పథకం ద్వారా నగదు ప్రోత్సాహకాలను అందజేశామన్నారు. విద్యారంగంలో రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లా ఉన్నతంగా నిలిచి ప్రథమ ర్యాంకులను దక్కించుకోవడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలోపేతం చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు, అమ్మ ఒడి, విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాల ద్వారా పేదల చదువులకు ప్రభుత్వమే భరోసా కల్పిస్తుందన్నారు. తెలుగు మీడియంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం అమలు చేశామన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, హెచ్ఎం వై.పోలినాయుడు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కనిమెట్ట రాఘవాచార్యులు, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యుడు కూటికుప్పల సన్యాసిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్లు నిబంధనలు పాటించాలి

నరసన్నపేట: మండలంలోని ప్రైవేట్ స్కూళ్ల యజమానులు విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎంఈఓలు శాంతారావు, దాలినాయుడు అన్నారు. ప్రైవేట్ స్కూళ్ల యజమానులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం సరఫరా చేస్తుందని, వాటినే విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. ఇటీవల ఎంఈఓ-2 గా బాధ్యతలు స్వీకరించిన దాలినాయుడుతోపాటు ఎంఈఓ వన్‌గా ఉన్న శాంతారావును ప్రైవేట్ స్కూళ్ల యజమానుల సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు.

యువ టూరిజం క్లబ్‌లతో పర్యాటకాభివృద్ధి



మాట్లాడుతున్న నారాయణరావు

నరసన్నపేట: యువ టూరిజం క్లబ్‌ల ద్వారా పర్యాటకం అభివృద్ధి సాధ్యమని జిల్లా టూరిజం అధికారి ఎస్.నారాయణరావు అన్నారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యువ టూరిజం క్లబ్‌ను బుధవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని క్లబ్‌ల ప్రాధాన్యతను వివరించారు. జిల్లాలో పర్యాటక ప్రదేశాలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని, అవసరమైన శిక్షణను క్లబ్ సభ్యులకు ఇస్తామన్నారు. పర్యాట ప్రాంతాల గురించి ప్రచారం చేయడమే ప్రత్యేక అజెండా అన్నారు. కేంద్ర మంతిత్వశాఖ సూచనల మేరకు జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో టూరిజం క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఎల్.ఎల్.నాయుడు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదింట విద్యా వెలుగులు

- అమ్మఒడి చెక్కుల పంపిణీలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: అమ్మఒడి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

కొత్తూరు: ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వడమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి పథకం కింద తల్లుల ఖాతాలకు ప్రభుత్వం జమచేసిన మొత్తం చెక్కును విద్యార్థుల తల్లులకు బుధవారం అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగవతి, కొత్తూరు, పారాపురం సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, కుంచాల రత్నాలు, ఎంపీటీసీ సభ్యురాలు గండివలస రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ సీహెచ్.సూర్యనారాయణ, కుంచాల నూకరాజు, ఎంఈఓలు గోవిందరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హిరమండలంలో..

హిరమండలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక రామేశ్వరి డిగ్రీ కళాశాల ఆవరణంలో జగనన్న అమ్మఒడి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని 3,267 మంది విద్యార్థులకు సుమారు రూ.5 కోట్ల చెక్కును అందజేశారు. ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి విద్యకే ఉందన్నారు. విద్యార్థులు, తల్లులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంఈఓలు కె.రాంబాబు, టి.షణ్ముఖరావు, ఎంపీడీఓ బి.శైలజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్‌బారాజు, ఎంపీటీసీ వి.చిన్నారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎ.కృష్ణారావు, ఎందవ ప్రసాద్, వి.చిరంజీవులు, నక్క ఆనందరావు, తిరుపతిరావు, కళాశాల ప్రిన్సిపాల్ యుగంధర్, కరస్పాండెంట్ రెడ్డి గోపాలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేటలో..

ఎల్.ఎన్.పేట: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కరకవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కరకవలస గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైస్ ఎంపీపీ తలసముద్రం కుమారి, జేసీఎస్ ఇన్‌చార్జి మనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు బలగ గోవిందరావు, గోచర్ల మల్లేశ్వరరావు, కొల్ల రాము, ముద్దాడ లక్ష్మణరావు, కొల్ల లక్ష్మనాయుడు పాల్గొన్నారు.



హిరమండలం: అమ్మఒడి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి



ఎల్.ఎన్.పేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, విద్యార్థులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



బాణాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పొందూరు: గ్రామాల్లో ప్రతి ఇంటికీ సంక్షేమం అందించడమే లక్ష్యంగా, సమస్యల పరిష్కారం దిశగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని బాణాం గ్రామంలో ఇంటింటికీ సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటా సంతోషాన్ని నింపుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో పలు వీధుల్లో కాలువలు, రోడ్లు కావాలని ప్రజలు కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, నాయకులు పెద్దింటి వెంకట రవి బాబు, ఎంపీటీసీ కిల్లాన సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై దర్యాప్తు



పెద్దపద్మాపురంలో దర్యాప్తు నిర్వహిస్తున్న డీఎల్‌పీఓ రమణ

మెళియాపుట్టి: మండలంలోని పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లు అందిన ఫిర్యాదు మేరకు.. డీఎల్‌పీఓ ఐ.వి.రమణ బుధవారం దర్యాప్తు చేశారు. గ్రామస్తులు, అధికారుల సమక్షంలో వివరాలు సేకరించారు. సర్వే నంబర్ 291లో 8 సెంట్ల స్థలం గ్రామ సచివాలయం నిర్మాణానికి అధికారులు కేటాయించారు. ఇందులో రెండు సెంట్ల స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేపట్టాడని, నిర్మాణం ప్రారంభంలోనే అధికారులకు ఫిర్యాదు చేశామని డీఎల్‌పీఓ దృష్టికి ఎంపీటీసీ ఉర్లాన హంసమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు రుషి తీసుకెళ్లారు. అక్రమ నిర్మాణాన్ని ఆపాలని అధికారులు నోటీసులిచ్చినా.. వాటిని ఖాతరు చేయకుండా రాత్రి వేళల్లో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టిన వ్యక్తి వద్ద ఎటువంటి ధ్రువపత్రాలు లేనట్లు డీఎల్‌పీఓ గుర్తించారు. నిర్మాణం చేపట్టిన సమయంలో గ్రామ పంచాయతీ తీర్మానం, అనుమతులు ఇచ్చిందా, లేదా, గ్రామకంఠమా అనేది పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తామని డీఎల్‌పీఓ తెలిపారు. త్వరలోనే పూర్తినివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. అనంతరం పారిశుద్ధ్య పనులపై ఈఓపీఆర్డీ తారకేశ్వరితో సమీక్షించారు. పెద్దపద్మాపురంలోని చెత్తసంపద కేంద్రం, గ్రామ సచివాలయాలను సందర్శించారు. కార్యదర్శి అప్పారావు, శ్రీధర్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తంగా...

కుండపోత..



లక్కుపురం వద్ద పొలాల్లో చేరిన వర్షం నీరు

బూర్జ: మండల వ్యాప్తంగా బుధవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఖరీఫ్ వరి వత్తనాలు, వెదలు ఇటీవల వేశారు. పొలాల్లో నీరుచేరడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

నరసన్నపేట: మండలం పరిధిలోని దేవాది, ఉర్లాం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల 133 కేవీ లైన్‌లో శుక్రవారం నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ వీపీ రాజశేఖర్ గురువారం తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ రెండు సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

సారవకోట: మండలంలోని కిడిమి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు రొక్కం శ్రీను తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య బుధవారం పరామర్శించారు. పార్టీ నాయకులు గెల్లంకి వెంకటరావు, యాళ్ల శ్యామసుందరరావు, బాడాన కృష్ణారావు, గొర్లె ఢిల్లీరావు, రావాడ భాస్కరరావు, పల్లి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

వసతి గృహాల్లో దోమల మందు స్ప్రే



సవరసిద్ధమనుగులో ఆశ్రమ పాఠశాలలో స్ప్రే చేస్తున్న దృశ్యం

పాతపట్నం: మండలంలోని బైదలాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బైదలాపురం, సవర సిద్ధమనుగులో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో బుధవారం దోమల నివారణ మందును స్ప్రే చేశారు. ఈ సందర్భంగా వైద్యుడు శ్రీధర్ మాట్లాడుతూ దోమల నివారణ చేయకపోతే వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. దోమ తెరలు ఉపయోగించుకోవాలన్నారు. హెచ్ఎం టి.అన్నాజి రావు, డి.జగ్గారావు, బాబూరావు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఎంగా కేశవరావు

హిరమండలం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా టి.కేశవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ హెచ్ఎంగా పనిచేసిన యు.ఎస్.ఎన్.మూర్తి పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా పనిచేసిన కేశవరావు ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఎఫ్‌డీసీ చైర్మన్‌గా పోసాని నియామకం హర్షణీయం

ఆమదాలవలస: ఫిలిం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కళాకారుడు, సాహిత్యవేత్త పోసాని కృష్ణమురళీని నియమించడం హర్షణీయమని సాహిత్య అకాడమి రాష్ట్ర డెరెక్టర్ జె.జె.మోహన్‌రావు అన్నారు. ఆమదాలవలసలోని తన నివాసంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఏడాది 5 నాటికల విభాగంలో 73 నంది అవార్డులను ప్రదానం చేయడానికి నిర్ణయమం తీసుకోవడం ఆనందదాయకమన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన



ఇల్లాయిపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ విమలారాణి

మెళియాపుట్టి: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని పారదర్శకంగా అందించాలని పాతపట్నం సీడీపీఓ విమలారాణి అన్నారు. మండలంలోని ఇల్లాయిపురం, ముత్యాల బొంతు, నేలబొంతు అంగన్వాడీ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. చిన్నారులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, పోషకాలు అందుతున్నాయా, లేదా అని ఆరా తీశారు. చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సెక్టార్ సూపర్ వైజర్ ప్రియంవద ఉన్నారు.